విశాలాంధ్ర
గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఆకుకూరలతో మంచి ఆరోగ్యం

విశాలాంధ్ర - కలిదిండి: మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలతో కూడిన ఆహారం తీసుకుంటే మంచి ఆరోగ్యంతో జీవించవచ్చునని ఎంపీటీసీ నీలి సుమన్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రసాద్, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితి కార్యాలయము - రామానుజపురం
టెండర్ ప్రకటన

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, రామానుజపురం గ్రామ పంచాయితీకి **2023-24** సం॥మునకు అనగా **01-04-2023 నుండి 31-3-2024** వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులు, సామాగ్రి సప్లయి నిమిత్తం **ది.28-3-2023 ఉదయం గం॥10.30ని॥ల నుండి 28-03-2023 తేది మధ్యాహ్నం 1గం॥** వరకు టెండరు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం **గం.2.30ని॥లకు** టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక అధికారం ఇవ్వబడిన వారిచేగాని టెండర్లు తీయబడును. ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన విధంగా ఒక్కొక్క పోస్టునకు టెండర్లు దాఖలు చేయవలెను. షెడ్యూలునందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రసీదు జతపర్చవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.సం	పని వివరాలు	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	స్వీపర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
2	మోటార్ ఆపరేటర్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
3	పబ్లిక్ హెల్త్ గూడ్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
4	రక్షిత మంచినీటి సరఫరా విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
5	గ్రీన్ అంబాసిడర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	2	రూ.100/-
6	ఎలక్ట్రికల్ విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
7	గ్రీన్ గార్డ్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-

జిల్లా, పంచాయితీ అధికారి ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

బి. చిన్నకుమారి
పంచాయితికార్యదర్శి, రామానుజపురం.

గ్రామ పంచాయితి కార్యాలయము - కన్నాపురం
టెండర్ ప్రకటన

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, **కన్నాపురం** గ్రామ పంచాయితీకి **2023-24** సం॥మునకు అనగా **01-04-2023 నుండి 31-3-2024** వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులు, సామాగ్రి సప్లయి నిమిత్తం **ది.31-3-2023 ఉదయం గం॥10.30ని॥ల నుండి మధ్యాహ్నం 1గం॥** వరకు టెండరు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం **గం.2.30ని॥లకు** టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక అధికారం ఇవ్వబడిన వారిచేగాని టెండర్లు తీయబడును. ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన విధంగా ఒక్కొక్క పోస్టునకు టెండర్లు దాఖలు చేయవలెను. షెడ్యూలునందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రసీదు జతపర్చవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.సం	పని వివరాలు	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	ట్రాక్టర్ డ్రైవర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-
2	స్వీపర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	5	రూ.50/-
3	మోటార్ ఆపరేటర్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	3	రూ.50/-
4	ఎలక్ట్రిషియన్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-
5	గ్రీన్ అంబాసిడర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	7	రూ.50/-
6	గ్రీన్ గార్డ్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-
7	పబ్లిక్ హెల్త్ గూడ్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-
8	రక్షిత మంచినీటి సరఫరా విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-
9	ఎలక్ట్రికల్ విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.50/-

జిల్లా, పంచాయితీ అధికారి ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

బి. చిన్నకుమారి
పంచాయితికార్యదర్శి, కన్నాపురం.

గ్రామ పంచాయితి కార్యాలయము - బయ్యనగూడెం
టెండర్ ప్రకటన

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం, **బయ్యనగూడెం** గ్రామ పంచాయితీకి **2023-24** సం॥మునకు అనగా **01-04-2023 నుండి 31-3-2024** వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులు, సామాగ్రి సప్లయి నిమిత్తం **ది.29-3-2023 ఉదయం గం॥10.30ని॥ల నుండి మధ్యాహ్నం 1గం॥** వరకు టెండరు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం **గం.2.30ని॥లకు** టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేక అధికారం ఇవ్వబడిన వారిచేగాని టెండర్లు తీయబడును. ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన విధంగా ఒక్కొక్క పోస్టునకు టెండర్లు దాఖలు చేయవలెను. షెడ్యూలునందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రసీదు జతపర్చవలెను. మిగిలిన విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

వ.సం	పని వివరాలు	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	ట్రాక్టర్ డ్రైవర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
2	స్వీపర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
3	మోటార్ ఆపరేటర్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	2	రూ.100/-
4	ఎలక్ట్రిషియన్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
5	గ్రీన్ అంబాసిడర్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	5	రూ.100/-
6	గ్రీన్ గార్డ్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
7	పబ్లిక్ హెల్త్ గూడ్స్ 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
8	రక్షిత మంచినీటి సరఫరా విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-
9	ఎలక్ట్రికల్ విడి భాగములు 01-04-2023 నుండి 31-03-2024 వరకు	1	రూ.100/-

జిల్లా, పంచాయితీ అధికారి ఏలూరు వారి ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

బి. చిన్నకుమారి
పంచాయితికార్యదర్శి, బయ్యనగూడెం.

పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించొద్దు

ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ దీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు: పోలవరం ప్రాజెక్టు ఎత్తును కుదించడం రాష్ట్రానికి అన్యాయం చేసినట్లేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. పోలవరం ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన సోమ, మంగళవారాలలో జరిగే సామూహిక దీక్షలను రామకృష్ణ ప్రారంభించారు. ఈ దీక్షలలో రామకృష్ణతోపాటు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్, రాష్ట్ర నాయకులు చలసాని వెంకట రామారావు, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రసంగించారు. దీక్షా శిబిరంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు రాయంకుల లక్ష్మణరావు, తదితరులు ప్రసంగించారు. ఈ దీక్షలలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులూరు హేమశంకర్, పుప్పాల కన్నబాబు, బాడిస రాము, సన్నేపల్లి సాయి బాబా, కారం దారయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, ఎం.వెంకటాచారి, కంచర్ల గురవయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాట్ల పుల్లారావు, జేవీ రమణ రాజు, తొర్లపాటి బాబు, ఐతా సురేష్, బాలకృష్ణ, కురెళ్ళ వరప్రసాద్, మావూరి విజయ,బళ్ల కనక దుర్గారావు, కురిమెళ్ళ వెంకటేశ్వర రావు, సోడె రమాదేవి, కరటం వెంకటేశ్వర రావు, మడివల్లి నాగేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

భీమవరం కలెక్టరేట్ వద్ద

విశాలాంధ్ర-భీమవరం : భీమవరంలో జిల్లా కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహించారు. దీక్షల నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ 24 లక్షల ఎకరాల సాగుభూమికి స్థిరీకరణ,960 మోగావాట్ల విద్యుతుత్పత్తి, విశాఖ, రాయలసీమ ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందించే బహుళ ప్రయోజనాల ఇమిడి వున్న పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించరాదన్నారు. రాష్ట్రంలో వరదలు, తుపానుల నుంచి పంట ముప్పు నివారణ అనేక ప్రయోజనాలు ఇమిడి వున్న ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే ఉపయోగముండదన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన కేంద్రం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. దీక్షలలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ

సభ్యులు సీహెచ్ రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, బొద్దాని నాగరాజు, కళింగ లక్ష్మణరావు, సికిలే పుష్పకుమారి, టి. అప్పలస్వామి,జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్, గంజి రాజు,కిలారి మల్లేశ్వరరావు, పూసపాటి వెంకట్రామ రాజు, నెక్కంటి జగదాంబ, ఎం.లక్ష్మిపతి, ఉల్లింకల జయ కృష్ణ, బి.లక్ష్మినారా యణ, నామాన వెంకటేశ్వర రావు,ఉల్లింకల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వ భరోసా

- రోగుల చెంతకే 104 ద్వారా వైద్య సేవలు
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- 104 సర్వీసు వాహనాలను ప్రారంభించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్ స్టేడియం వద్ద సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్ర మంలో భాగంగా జిల్లాకు కొత్తగా మంజూరైన 16 కొత్త 104 సర్వీసు వాహనాలను ఎమ్మెల్యే ఆళ్ల నాని, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జెండాఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,డిప్యూటీ మేయర్ నూకపెయి సుధీర్ బాబు, డి ఎం హెచ్ ఓ. డాక్టర్ డి.ఆశ, 104,108 జోనల్ మేనేజర్ కె.గణేష్, 104 జిల్లా మేనేజర్ డి.విలియమ్ చంద్, డిఐఓ నాగేశ్వరరావు. అడిషనల్ డిఎంహెచ్వో రత్నకుమారి, ఆర్ఎంఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఎన్నో విప్లవాత్మకమైన కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాని గడప దగ్గరకే వెళ్లి మెరుగైన వైద్యాన్ని అందించే దిశగా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే సచివాల యాల పరిధిలో వై.ఎస్.ఆర్. హెల్త్ క్లీనిక్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా రోగుల అవసరాన్ని బట్టి ఉచితంగా 74 రకాల మందులు, 9 రకాల వైద్య పరీక్షలు చేయనున్నట్టు తెలిపారు. గర్భిణీలకు రక్త పరీక్షలు, ఆరోగ్యం పట్ల అవగాహన యుక్త వయస్సు కలిగిన బాలికలకు పౌష్టికాహార విలువలపై అవగాహన కల్పిస్తారన్నారు.

స్పందనలో 222 అర్జీల స్వీకరణ

- అర్జీలు నాణ్యతతో పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులకు ఆదేశం

విశాలాంధ్ర-ఏలూరు: స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, డిఆర్డిఏ పిడి విజయరాజు, జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ రామకృష్ణ, డ్వామా పిడి రాంబాబు, ఆర్డిఓ పెంచల కిషోర్, పోలవరం ఎస్డిసి సూర్యనారాయణ రెడ్డి, ఎస్డిసికె ఆర్ఆర్‌సిజి. వి. సత్యనారాయణ లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో 222 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.

మహిళాభివృద్ధితో కుటుంబాల అభివృద్ధి

విశాలాంధ్ర - ముదినేపల్లి : మహిళలు అభివృద్ధి చెందిన నాడే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వం 3వ విడత ఆసరా పంపిణీ ఉత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముదినేపల్లి మండలంలో రూ 11 కోట్ల 77 లక్షల 72 వేల 500లు నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సీఎం జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేస్తుండగా అందరూ మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పి. మల్లేశ్వరి, ఎమ్మార్వో కె శ్రీనివాస్ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామస్తులు **గాతల సుధారాణి భర్త గాతల సమాధానం** అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ నెంబర్ **X0938423** గల **పాస్‌పోర్టు ది.9-3-2023** తేదీన పాస్‌పోర్ట్‌ను బ్యాగ్‌లో పెట్టుకొని చేబ్రోలు మా ఇంటి వద్ద నుండి బయలుదేరి ఉంగుటూరు జిరాక్స్ తీయించదానికి వెళు తుండగా మార్గమధ్యలో పడిపోయినది ఎవరికైనా దొరికితే నా అడ్రస్‌కు అందజేయగలరు.

గాతల సుధారాణి, భర్త సమాధానం
గ్రామపంచాయతీ వీధి చేబ్రోలు ఉంగుటూరు
మండలం ఏలూరు జిల్లా-534406
సెల్ నెంబర్ 8143734655

పాస్‌పోర్టు పోయినది

కాటికి విజయ కుమారి, భర్త : కాటికి విజయ, డోర్ నెం.1-82/1రు, గూట్లపాడు గ్రామం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా అనునేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **తేది.14.03.2023** వ నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.**M2865983** గల పాస్‌పోర్టు ఒక కవరులో పెట్టుకుని గూట్లపాడు నుండి భీమవరం నా మోటారు సైకిల్‌పై వస్తుండగా గొల్లవానితిప్ప పరిసర ప్రాంతాలలో పడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

తొలితరం కమ్యూనిస్టు యోధుడు

కడలి గంగిశెట్టి మృతి

విశాలాంధ్ర-భీమవరం: తొలితరం కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు కడలి గంగిశెట్టి సోమవారం సాయంత్రం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 95 సంవత్సరాలు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గీత కార్మిక ఉద్యమంలో పాల్గొని అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం చేశారు. అమరజీవి యాళ్ళబండి పోలిశెట్టి అనుచరుడుగా జాతీయ,రాష్ట్ర జిల్లా స్థాయి ఉద్యమాల్లో పాల్గొన్నారు. పార్టీ నిషేధ సమయంలో సైతం పోలీసు నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో అంకితభావంతో పనిచేశారు. ప్రజానాట్యమండలి ద్వారా సామాజిక నాటకాలు, నాటికలు ప్రదర్శించి ప్రజలను చైతన్యం చేయడంలో తనవంతు కృషి చేశారు.గంగిశెట్టి కుమారుడు కడలి మృత్యుంజయుడు యువజనోద్యమంలో పనిచేశారు.

సీపీఐ సంతాపం : సీపీఐ తొలితరం నేత కడలి గంగిశెట్టి భౌతికకాయంపై సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ రంగారావు, ఎం.సీతారాం ప్రసాద్, పార్టీ జిల్లా సమితి సభ్యుడు ఎం.లక్ష్మీపతి సీపీఐ పతాకం కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కడలి గంగిశెట్టి మృతి పట్ల సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి సంతాపం తెలిపింది. కడలి గంగిశెట్టి మృతి సీపీఐకి, గీత కార్మికుల ఉద్యమానికి తీరని లోటని జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. కడలి గంగిశెట్టి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు లంక కృష్ణమూర్తి, దండు శ్రీనివాసరాజు గంగిశెట్టి భౌతికకాయానికి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ , రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ప్రముఖ నాయకులు డివివిఎస్ వర్మ, నెక్కంటి సుబ్బారావు, వడ్డీ సుబ్బారావు, కౌరు వెంకటేశ్వరరావు, చిట్టిగొల్ల శ్రీనివాస్, అయినపూడి బాబురావు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

104 వాహనాల ప్రారంభం

విశాలాంధ్ర-తణుకు: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాల్లో భాగంగా తణుకు నియోజక వర్గంకు నూతనంగా ప్రభుత్వం ఇచ్చిన 2 (104) వాహనాలను రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు . సోమవారం తణుకు ఏరియా ఆసుపత్రి ఆవరణలో మంత్రి 104 వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోగాలను మొదట్లో గుర్తించి వారికి సరైన మందులు అందించి వైద్యం చేస్తే ఏ రోగమైనా నయమవుతుందని తెలిపారు. ఈ ఉద్దేశంతో ప్రతి ఇంటికి డాక్టర్ను పంపించి వారికి వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు , వైద్య సేవలు అందించే ఉద్దేశంతో దేశంలోనే మొట్టమొదటిసారి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో యం.యల్.సి వంకా రవీంద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్, 104,108 కోఆర్డినేటర్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దారు, ఎండిఓ ,స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా బిల్లు అభినందనీయం

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇచ్చే దిశగా అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం అభినందనీయమని ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన దళిత క్రిస్టియన్స్ కు ఎస్సి హోదా సంబంధించిన బిల్లు ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.శాసనసభ మొత్తం ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ధన్యవాదాలు తెలియ చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బిషప్ బాలరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ రాజు, బిషప్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్ బోడా జాషువా, ప్రెసిడెంట్ బిషప్ జీవరత్నం , వైస్ ప్రెసిడెంట్ బిషప్ తోట డేవిడ్, సెక్రటరీ బిషప్ తానుకొండ జాన్సన్, జాయింట్ సెక్రటరీ బిషప్ దోమతోటిదేవదాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ తాణంకి.సుధాకర్ ,ట్రెజరర్ బిషప్ తలారి సూర్యప్రకాష్, లీగల్ అడ్వైజర్ బిషప్ అర్ పి. రాజు, జిల్లా యాక్షన్ కమిటీ లీడర్ బిషప్ టి. దొరమామిడి పాల్, జిల్లా కోఆర్డినేటర్ నాగబుజ్జి, కమిటీ మెంబర్లు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో వ్యక్తి పై కేసు నమోదు

విశాలాంధ్ర-టీ నరసాపురం : వ్యక్తిపై దాడిచేసి కొట్టి గాయపరచిన ఘటనలో మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టి నరసాపురం పంచాయతీ లోని ఇందిరాకాలనీకి చెందిన పూరేటి ప్రసాద్ తన ఇంటి సమీపంలో గల ఖాళీ ప్రదేశంలో ఈనెల 23న మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇద్దరి వ్యక్తుల మధ్య గొడవ జరుగుతుందని వెళ్ళి వారికి సర్ది చెప్పడానికి ప్రయత్నించగా నీకు సంబంధం లేదని నువ్వు ఎందుకు వచ్చావు అంటూ తాడిగడప కిషోర్ ప్రక్కనే ఉన్న రాయి, కర్రతో ప్రసాద్ పై దాడి చేసి తలమీద కొట్టగా గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ లో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె సతీష్ కుమార్ తెలిపారు.

స్పందన అర్జీదారులకు పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-భీమవరం: స్పందనలో వచ్చిన ప్రతీ దరఖాస్తును బాధ్యతతో పరిశీలించి అర్జీ దారులకు చక్కని పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణ వేణి అధికారులను ఆదేశించారు. సోమవారం భీమవరంలోని జిల్లా కలెక్టరు కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పందన కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నుండి జిల్లా రెవిన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందనలో అందిన వినతుల పరిష్కారం అర్జీదారులు సంతృప్తిని కలిగించేలా ఉండాలని అన్నారు. ఒకే సమస్య పై రెండవ సారి స్పందనలో ఫిర్యాదు రాకుండా సమస్య పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. సోమ వారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 162 దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపివో యం. నాగలత, డిఎల్‌డిఓ కె .సి .హెచ్. అప్పారావు, భీమవరం డియస్‌పి బి. శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : మోటార్ సైకిల్‌ను తప్పించబోయి డివైడర్‌ను ఢీకొన్న స్కూల్ పిల్లల ఆటో తృటిలో పెను ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం గొల్లలకోడేరు, మహాదేవ పట్నం పాలకోడేరు చెందిన 15 మంది విద్యార్థులను ఎక్కించుకొని భీమవరం ఓ ప్రైవేటు స్కూల్ కి వెళుతుండగా దుర్గా పురం సమీపంలో మోటార్ సైకిల్‌ను తప్పించబోయి ఆటో డివైడర్‌ను ఢీకొంది. దీనిలోని 8 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా వీరిని భీమవరంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో నలుగురికి ఆపరేషన్లు చేయాల్సి ఉండగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. వీరితోపాటు ఆటో డ్రైవర్ కి స్వలప్ప గాయాలయ్యాయి. వీరంతా 4వ,8వ తరగతి విద్యార్థులు. సంఘటన తెలుసుకున్న డీఎస్పీ శ్రీనాథ్ ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. జిల్లా ఎస్పి యు. రవి ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు, ఆర్‌డిఓ దాసిరాజు,లు ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

పౌష్టిక పోటీలు అభినందనీయం : ఎస్పీ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : శరీర పౌష్టిక పోటీలను రాష్ట్రస్థాయిలో నిర్వహించడం అభినందనీయ మని ఎస్‌పి యు. రవిప్రకాష్ అన్నారు. జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న ఎన్విఆర్ దాస్ మెమోరియల్ రాష్ట్రస్థాయి మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీలకు సంబంధించి ఆహ్వాన పత్రికను సోమవారం డిఎస్‌పి కార్యాలయంలో ఎస్పీ రవి ప్రకాష్ ఆవిష్కరించారు. బాడీ బిల్డింగ్ విజయాలతో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు సాధించారని, యువత ఇటువంటి చైతన్య కార్యక్రమాల్లోనూ పాలు పంచుకోవాలన్నారు. దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని ఎస్‌పి అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. చెరుకువాడ రంగసాయి, బిక్కిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 30న టౌన్ హాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఎస్ పి యు రవిప్రకాష్ తదితర ప్రముఖులు హాజరవుతున్నారని అన్నారు.

రేపు నిడమర్రు డ్వాక్రా సంఘాలకు ఆసరా నగదు విడుదల

విశాలాంధ్ర - నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 25న డ్వాక్రా సంఘాలకు ఆసరా నగదు విడుదల చేశారు. అందులో భాగంగా ఈనెల 29వతేదీ బుధవారం నిడమర్రు మండలంలో తొమ్మిది గ్రామాలకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు మూడో విడత ఆసరా నగదు విడుదల వేడుకలు జరుగుతాయని నిడమర్రు మండల ఏపిఎం రాజశ్రీ సోమవారం తెలిపారు. ఈ వేదిక పెద్దనింద్రకొలను గ్రామంలో ఉన్న గాంధీ భవన్ వద్ద వంక రవీంద్ర కన్వెన్షన్ హాలులో జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉంగు టూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) పాల్గొంటారని ఆమె అన్నారు. మండలంలో తోకలపల్లి, బైనపల్లి, ఆముదాలపల్లి, చిన నింద్రకొలను, దేవరగోపవరం, పెదనింద్రకొలను, నిడమర్రు, మందలపర్రు, గుణపర్రు, గ్రామాలు సంబంధించిన డ్వాక్రా గ్రూపులకు ఈ ఆసరా విడుదల చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

విద్యార్థులు మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-చింతలపూడి: విద్యా ర్థులు మానసిక ఆరోగ్యం పెంపొం దించుకుని ఒత్తిడిని జయించాలని హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్ కృష్ణ మోహన్ అన్నారు. స్థానిక బాలుర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠ శాలలో ఏర్పాటు చేసిన మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన సద స్సులో ఆయన పాల్గొన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ విశ్వాసం తో వుండటం ద్వారా పరీక్షల ఒత్తిడిని అధిగమించ గలరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, రాజారావు, వైద్య ఆరోగ్య సిబ్బంది సయ్యద్ జఫ్రుల్లా, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

1568 గ్రూపులకు రూ. 14 కోట్ల 69 లక్షలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో 1568 స్వయం సహాయ గ్రూపులకు 14 కోట్ల 69 లక్ష రూపాయలు మూడో విడత వైయస్సార్ ఆసరా లో 15,554 మందికి లబ్ధి చేకూరిందని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం హాలులో మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకం పై అధికారులతో సమావేశం నిర్వహిం చారు. జడ్పిటిసి సభ్యులు కొరి పల్లి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రేమాన్విత, ఉంగుటూరు ఎమ్మెల్యే సోదరుడు చిన్నబాబు, మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో కూడిన పోషకాహారం అందించండి

విశాలాంధ్ర-ఉండి: చిరుధాన్యాలతో పోషకాహార లోపాన్ని నిర్మూలించ వచ్చుని, ఏసిడిపిఓ కృష్ణకుమారి అన్నారు.చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం పిల్లలకు అందించడం పై తల్లులకు అవగాహన కల్పించి పోషక విలువలు గల ఆహార పదార్థాలను తల్లులకు, పిల్లలకు అందించాలని వారు సూచించారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉండి లోని అంగన్వాడి కేంద్రం వద్ద విద్యార్థులకు కిషోర బాలికలకు చిరుధాన్యాలతో పౌష్టికాహారం తయారు చేసుకోవడం వాటి విలువ గురించి వివరించారు. గర్భిణులకు సరైన సమయంలో పోషకాహారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రత్నకుమారి, అనిల్ కుమారి, మేరీ, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈస్టర్ నాటిక ప్రదర్శన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అలరించిన ఈస్టర్ కంటాట నాటిక, కొయ్యలగూడెం పట్టణంలో ఎల్ ఎస్ ఎం సంస్థ డైరెక్టర్ మల్లిపూడి దేవ సహాయం ఆధ్వర్యంలో గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈస్టర్ నాటిక కనీవిని ఎరుగని రీతిలో భారీ సెట్టింగ్లతో అద్భుతమైన సంగీతంతో 50 మంది వినూత్న కళాకారులచే నాటికను ప్రదర్శించారు. ఏసుక్రీస్తు జననం నుండి ఆయన జీవిత చరిత్రను, ఆనాటి పరిస్థితులను, కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేవ సహాయం ప్రేమ కుమారిలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు 40 రోజులపాటు ఉపవాస దినాలు గడపడం, ఆయనతో ఉన్న శిష్యులే ఆయనను పట్టించడం, అతి ఘోరంగా కొరడా దెబ్బలు కొడుతూ కొండపై శిలువ వేయడం పై ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈస్టర్ నాటికను ప్రజలకు తెలియడం కోసమే, కొయ్యలగూడెం పట్టణంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎం సంస్థ సభ్యులు, గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు కంటి విషయంలో జాగ్రత్త తీసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గణపవరం మండలంలోని వల్లూరు సచివాలయంలో 60 సంవత్సరములు పైబడిన వృద్ధులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు గణపవరం పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పులపర్తి సంతోష్ నాయుడు, డాక్టర్ పి.కిరణ్మయి ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు

మాట్లాడుతూ వృద్ధులు కంటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆహారంగా ఆకుకూరలు, పళ్ళు తీసుకోవాలని అన్నారు. కంటి వైద్య అధికారి ఐ. శ్రీనివాస్ కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 63మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 63మందికి కళ్ళ జోళ్లు పడినట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ ముత్యాల వేణు గోపాల మురళీకృష్ణసి హెచ్ ఓ జే విల్సన్ బాబు, ఏ ఎన్ ఎం వరలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ టీ రూత్ కుమారి, ఆశ కార్యకర్తలు సిహెచ్ సరోజిని, సూర్యకుమారి, ఝాన్సీ, ఎ. సుబ్బలక్ష్మి ,ఎం కిరణ్ కుమారి, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నాం

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైయస్సార్ ఆసరా (డ్వాక్రా రుణమాఫీ) మూడో విడత పంపిణీ కార్యక్రమం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవర ణలో

జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాలుగా చూస్తే 98 శాతానికి పైగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశామన్నారు. ఒక్క భీమవరం నియోజకవర్గానికే మూడో విడత రుణమాఫీగా రూ .40 కోట్లు పైగానే నగదును ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ శివరామకృష్ణ, ఏ ఎం సి చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, నల్లం రాంబాబు, గాదిరాజు సుబ్రమణ్యం రాజు, కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్య ప్రకాష్, వేండ్ర విజయదుర్గ, కానుబోయిన వెంకటరమణ,కందికట్ల ఎడ్వర్డ్, కైలా పాండురంగారావు , పాలవెల్లి మంగ, ముద్దల కరుణ్ కుమార్,తదితర నాయకులతో పాటుగా మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

గొల్లపల్లి హైస్కూల్లో పోషణ్ అభియాన్ సంబరాలు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: మండలంలోని శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగనవాడి కార్యకర్తలు అభియాన్ సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులకు పోషకాహారంపై వక్తృత్వ వ్యాసరచన పోటీ నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి

ధనలక్ష్మి , ద్వితీయ బహుమతి మనోహర్, తృతీయ బహుమతి అరుణ పొందారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పద్మ, ప్రవీణ్, మనోహరం, సుశీల కుమారి, మల్లీశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు రోజా, జయమణి, కుసుమకుమారి, దుర్గ పాల్గొన్నారు.

నూతన ఐటిఐ కళాశాల భవనం ప్రారంభం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో నూతన ఐటిఐ కళాశాల భవనాన్ని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజ నేయులు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లాడి శ్రీనివాస్ (వాసు) బొమ్మిడి అప్పారావు, రాంధే రాజారావు, నెక్కల పూడి

వీర వెంకట సత్యన్నారాయణ, పొన్నం బుజ్జి, పొన్నం ప్రభాకర్, అల్లాడి గంగాధర్, పొన్నం ప్రసాద్, దూసనపూడి పుల్లయ్య నాయుడు, కరణం పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

దాళ్వా వరి కోతలు ప్రారంభం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండ లంలో సోమవారం దాళ్వా వరి కోతలు ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి వెల్లమెల్లికి పక్కనున్న మెట్ట ప్రాంతంలో వరి చేలను వరి కోత యంత్రాలతో కోస్తున్నారు. మెట్ట ప్రాంతంలో వరి చేలు కోత దశలో

ఉన్నాయి. డెల్టా ప్రాంతంలో కాలవ కింద ఉన్న వరి చేలు పది రోజుల్లో కోతలకు వస్తాయని రైతులంటున్నారు. దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని రైతులంటున్నారు. దాళ్వా కోతలు ప్రారంభమయ్యాయని ఉంగుటూరు మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్ తెలిపారు.

వైభవంగా సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కంసాలగుంటలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సమరసత సేవా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సీతా రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఉదయం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బాబ్జి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు సోదరుడు చిన్నబాబు, మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు, ఏఎంసీ చైర్మన్ మరడ

రమావతి, సర్పంచులు తమ్మిన శ్రీనివాస్, మిద్దె సత్యవతి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, పి బాబ్జి, మానుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్టీ డిసిప్లినరీ కోర్సులదే ప్రధాన భూమిక

ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతి రాజు

విశాలాంధ్ర-భీమవరం: శాస్త్ర పరిశోధనా రంగాల్లో మల్టీ డిసిప్లినరీ కోర్సులు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని విద్యార్థులు కోర్ గ్రూపులను ఎంపిక చేసుకోవాలని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతి రాజు విద్యార్థులకు సూచించారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన సంకేత జాతీయస్థాయి విద్యార్థి సింపోజియం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇన్చార్జి మెకానికల్ హెడ్ డాక్టర్ కె.సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత

అంతరిక్ష పరిశోధనలలో గాని, రక్షణ రంగంలో పలు వినూత్న పరికరాల రూపకల్పన లోను సివిల్ మెకానికల్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఇస్రో నిర్వహిస్తున్న రాకెట్ ప్రయోగ కేంద్రాల్లో ఇంజనీరింగ్ గ్రూప్ నిపుణులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఆదివారం ఒక ప్రయోగ వేదిక నుండి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించిన ఘనత భారతీయ శాస్త్రవేత్తలదన్నారు. ఈ నేపథ్యంలో విద్యా రంగంలో వస్తున్న మార్పుల్లో భాగంగా ప్రతి విద్యార్థి మల్టీ డిస్నేనరీ కోర్సుల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమంలో భాగంగా రెండు రోజులపాటు జరిగిన పోటీల్లో విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో సంకేత కన్వీనర్ డాక్టర్ సిహెచ్.రామ్ బద్రిరాజు, పలు విభాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

తిరుపతిలో గంజాయి విక్రయాలు జగన్ అసమర్థ పాలనకు నిదర్శనం

విశాలాంధ్ర -భీమవరం: తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి నుండి గంజాయి పట్టుబడడం మత్తాంధ్రప్రదేశ్‌గా జగన్ పరిపాలన మారిందని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ వ్యాఖ్యానించారు. సోమవారం ఆమె భీమవరంలో పత్రికా ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ధూమపానం మద్యపానం నిషేధమైన తిరుమల కొండపై గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయిస్తున్నందున జగన్ అసమర్ధ పాలనకు నిదర్శనమని విమర్శించారు. జగన్ సొంత బంధువులతో నిర్వహిస్తున్న టిటిడి పాలకమండలి ఆధ్వర్యంలో మత్తు,మద్యం బాబులకు నిలయంగా మారిందని జాతీయ నేరవిభాగాలు చేపట్టిన సర్వేలో ఆంధ్రప్రదేశ్లో మద్యం మత్తు పదార్థాలతో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నివేదిక ఇవ్వటం వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ అంటే దేశానికి అన్నాన్ని అందించే అన్నపూర్ణ రాష్ట్రంగా ఉండేదని ఇప్పుడు మత్తు పదార్థాలకు కేంద్రంగా నిలిచిందని చెడ్డపేరు వస్తుందని తెలిపారు.అప్పుల ఊబిలో కూరికపోయిన జగన్ ప్రభుత్వం చేస్తున్న మద్యం వ్యాపార ఆదాయం ఎక్కడికి పోతుందని కనీసం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకు మద్యం ఆదాయం సరిపోదా అని విమర్శించారు.

29న మార్టేరులో కిసాన్ మేళా

విశాలాంధ్ర- పెనుమంట్ర: మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన కిసాన్ మేళా నిర్వహిస్తున్నామని సంస్థ పరిశోధన సహాయ సంచాలకులు (ఏ డి ఆర్) డాక్టర్ టి. శ్రీనివాస్ తెలిపారు. కిసాన్ మేళాలో భాగంగా పరిశోధన స్థానం అభివృద్ధి పరచిన నూతన వంగడాలు, ఇతర సాంకేతిక పద్ధతుల ప్రదర్శనతో పాటు క్షేత్ర సందర్శన

కార్యక్రమం. రైతు - శాస్త్రవేత్తల ముఖాముఖి లవంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు, రైతులు పాల్గొంటారని శ్రీనివాస్ తెలిపారు.కాగా కిసాన్ మేళాను పురస్కరించుకొని సోమవారం శాస్త్రవేత్తలతో ఏడిఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ రూపొందించిన వరి వంగడాలు, నీటి ఎద్దడి అధికంగా ఉన్నా మంచు అధికంగా ఉన్నా అధిక దిగుబడును ఇస్తున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పరిశోధనాల్లో భాగంగా సుస్థిర వ్యవసాయం -స్థిరమైన ఆదాయం, వ్యవసాయ ప్రదర్శన, వ్యవసాయ క్విజ్, డ్రోన్ వినియోగం పై ప్రదర్శన, రైతులతో సదస్సు, గౌరవ అతిధుల ప్రసంగాలు, వ్యవసాయ ప్రచురణల విడుదల, పురస్కారముల ప్రధానము ఉంటాయని కిసాన్ మేళా కు ఏర్పాట్లు చేస్తున్నామని దేశం నలుమూలల నుండి రైతులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన అన్నారు.

రాహుల్ గాంధీ ఉదంతం ప్రజాస్వామ్యానికి మచ్చ

విశాలాంధ్ర -భీమవరం: బిజెపి స్వార్థ ప్రయోజనాల కోసం రాహుల్ గాంధీ ఎంపి పదవిని ఎర పెట్టడం ప్రజాస్వామ్యానికి పాతరేయడమేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

గంట సుందర్ కుమార్ విమర్శించారు. రాహుల్ గాంధీ కి రెండేళ్ల జైలు శిక్ష విధింపు నేపథ్యంలో పార్లమెంటు పదవికి అనర్హుడిగా ప్రకటించడాన్ని నిరసిస్తూ సోమవారం ఫార్వర్డ్ బ్లాక్, దళిత ఐక్య వేదిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కి హైకోర్టుకు అప్పీలు చేసుకునే వెసులుబాటును కూడా చూడకుండా ఆయనపై వేటు వేయడం దుర్మార్గమని విమర్శించారు. అనంతరం తహశీల్దార్ వై.రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దండు శ్రీనివాసరాజు, కనుమూరి వెంకటపతిరాజు, పాలపర్తి జోనా, పట్టెం శు భాకర్, గెడ్డం జార్జ్, తిరుమాని వనమరాజు తదితరులు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ముదినేపల్లి : మండలంలోని చేవూరు గరువు సి.ఎస్.ఐ చర్చి నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొడాలి వినోద్ రూ.30 వేలు, బొమ్మనంపాడు లోని రామాల యం పున ప్రతిష్ట కార్యక్రమా నికి రూ.15 వేలు విరాళాలను

అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి సుధాకర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పంతగాని సురేష్, సర్పంచ్ జాస్తి రాజా, ఉప్పల ఫణి కుమార్ , ఎర్రా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికే సహకార సంఘాలు

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికే సహకార సంఘాలు స్థాపించినట్లు మక్కినవారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ పిన్నమనేని చక్రవర్తి తెలిపారు. స్థానిక సహకార సంఘం ఆవరణలో

సంఘం మహా జనసభ చైర్ పర్సన్ పిన్నమనేని చక్రవర్తి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్వల్ప కాలిక,దీర్ఘకాలిక రుణాలు అందించి రైతులను ప్రోత్సా హం అందిస్తున్నామని తెలిపారు. సొసైటీ ఎరువులు, మినరల్ వాటర్ ప్లాంట్, పాల వ్యాపారం వంటి సేవల ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పర్సన్స్ దాసరి రామ చంద్ర రావు, మందలపు మూర్తి, మాజీ అధ్యక్షులు ఆచంట సూర్యనారాయణ, కార్యదర్శి యు వి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రావులమ్మతల్లి అమ్మవారి తీర్థం

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలోని గంగలకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రావులమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు గత వారం రోజుల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి జాతర కార్యక్రమం నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వంగా రంగారావు & సన్స్ మాట్లాడుతూ మంగళవారం అమ్మవారి తీర్థం జరుగుతుందని, ప్రతి సంవత్సరం జరిగే ఈ జాతరకు స్థానికులే కాక వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి, అమ్మవారి కృపకు పాత్రులు అవుతారాని వారు తెలిపారు.

రాటమంచిలో ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - అనపర్తి : పొలమూరులో నిర్మాణమౌతున్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాలస్వామి ఆలయ యాగశాల, రాటమంచి కార్యక్ర మంలో సోమవారం ఎమ్మెల్యే సత్తి

సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, జెడ్పీ మాజీ ప్రతిపక్ష నాయకులు సత్తి రామారెడ్డి,ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి, సత్తి శ్రీనివాస రెడ్డి, ఎంపిపి అంసూరి సూర్యనారాయణ, ఎంపిటిసి సత్తి కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్‌లో చాగల్లు పంచాయతీ లేకుండా చూడండి

స్పందనలో రైతు సంఘం నాయకుల వినతి పత్రం

విశాలాంధ్ర - చాగల్లు : మాస్టర్ ప్లాన్ లో చాగల్లు పంచాయతీ లేకుండా చూడాలని స్పందన కార్యక్రమంలో ఎంపీడీవో బి. రాంప్రసాద్ కు సోమవారం రైతు సంఘం నాయకులు వినతిపత్రం

అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు డీ. రామకృష్ణ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌లో చాగల్లు మండలం లేకుండా చూడాలన్నారు. చాగల్లు గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి రైతులను కార్మికులు కర్షకులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.కె .దుర్గారావు జుజ్జవరపు శ్రీనివాస్, గారపాటి వెంకట సుబ్బారావు, కొడవటి వెంకటరాయుడు కంకటాల బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా సాయి ప్రియా సేవా సమితి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండ లం చేబ్రోలు గ్రామానికి చెందిన యేడిద పెంటమ్మ ఇటీవల అకాలంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న

సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు ఆమె కుటుంబసభ్యులను సోమవారం కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 50 కిలోల బియ్యం, కొద్ది పాటి నగదు సహాయాన్ని చేబ్రోలు గ్రామపెద్దల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో గంటా గోపి, అడ్డాల సాయి, నాగబాబు, కారకాటి అప్పారావు, దొండపాటి శ్రీను, అడ్డాల నాగబాబు, వేమగిరి దేవయ్య, దొండపాటి నాగరాజు, అడ్డాల ఏసుబాబు, శీలి వెంకన్న, యేడిద అర్జమ్మ, గంపల దొరబాబు, యేడిద సత్తిబాబు, యేడిద మరియ, జ్యోతుల సీతరాంబాబు, పిఠాపురం మండల సాయిప్రియ సేవాసమితి కార్యదర్శి మేడిబోయిన హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నెరవేర్చాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి అని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మండలంలో ఉన్న డ్వాక్రా మహిళలకు

వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా రూ.13 కోట్ల 51 లక్షల రుణమాఫీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, తాసిల్దార్ నాగమణి, ఎస్సై జి జె విష్ణువర్ధన్, ఏపీడి నాగేశ్వరరావు, ఏపీఎం సుబ్రహ్మణ్యం, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పురుగుమందుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర -ముసునూరు: ఎరువులు,పురుగుమందులు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకు అమ్మాలని ఏడిఏ వెంకటమణీ అన్నారు.సోమవారం మండలంలోని ముసునూరు,చెక్కపల్లి గ్రామాల్లో వున్న క్రిమిసంహారక మందులు,రసాయనిక ఎరువుల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. వ్యవసాయ పంటలకు ఉపయోగించే ఎరువుల ధరలు అధిక రేటులకు అమ్మినట్లేయితే వారి పై

కఠినమైన చర్యలు తీసుకుంటామని మండలంలోని అన్ని షాపుల యాజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. కొన్ని షాపుల్లో నిల్వ వున్న సరుకును పరిశీలించి ,వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ శ్రీనివాసరావు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

క్షయ నివారణలో జిల్లాకు జాతీయ అవార్డు

విశాలాంధ్ర - ఏలూరు : క్షయవ్యాధి రహిత దిశగా పురోగతి సాధిం చినందుకు ఏలూరు జిల్లా జాతీయ అవార్డు పొంద డం ఆనంద దాయకమని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. క్షయ (టీబీ) వ్యాధి నియంత్ర ణలో ఏలూరు జిల్లా బంగారు పతకం పొందిన సందర్భంగా సోమవారం స్థానిక

కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా క్షయ నివారణ అధికారి జి. రత్నకుమారిని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శాలువతో సత్కరించి పూల మొక్కను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, డిఎంహెచ్ ఓ డాక్టర్ డి. ఆశ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో క్షయ వ్యాధి(టి.బి) విస్తరించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రజలను మరింత అవగాహన పరచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి నిర్మూలనకు అంకిత భావంతో కృషి చేస్తున్న జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి జి.రత్న కుమారితోపాటు ఇతర సంబంధిత వైద్యాధికారులను,సిబ్బందిని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అభినందించారు.

రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందించ నున్నట్లు వ్యవసాయ అధికారి డి.ముత్యాల రావు తెలిపారు. స్థానిక వ్యవసాయ అధికారి కార్యక్రమంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి జీలుగు 400 క్వింటాళ్లు,జనుము 280 క్వింటాళు ,,పిల్లిపెసర 80 క్వింటాళ్లు పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందించనున్నామని తెలిపారు.పచ్చిరొట్ట విత్తనాల సాగుతో భూసారం పెంపొందించు కోవచ్చునని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు సాగుచేయడం వలన భూమికి ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

పూలే అంబేడ్కర్ విజ్ఞానకేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - నిడదవోలు : విద్యార్థులు, యువకులు, తల్లిదండ్రుల వేదికగా అట్టహాసంగా సోమవారం పూలే అంబేడ్కర్ విజ్ఞానకేంద్రం ప్రారంభమైంది. సామాజి కంగా, ఆర్థికంగా వెనుకబడి చదువులకు దూరంగా వున్న వారి కొరకు, చదువుమధ్యలో నిలిపివేసిన వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలనే

ఆశయంతో పూలే అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కే వీ పీ ఎస్ నాయకులు జువ్వల రాంబాబు తెలిపారు.నిడదవోలు బీ సి కమ్యూనిటీ హాలు లో ప్రముఖ ఉపాధ్యాయ సంఘం నాయకులు పి. సువర్ణరాజు విజ్ఞానకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాజా.జీ. సన్నీప్రదీప్. మోహన్. గెడ్డం రవీంద్ర. ప్రసన్న రాజు. పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు యన్. ధన లక్ష్మి.జె.నళినీ, టీ. నానీ. రాజేష్ తది తరులు మాట్లాడారు అనంతరం జన విజ్ఞాన వేదిక నాయకులు ఏ.దేవేందర్ మ్యాజిక్ షోతో విద్యార్థులను అలరించారు అనంతరం దాతల సహకారంతో 300మందికి విందు భోజనం ఏర్పాటు చేశారు.

మెరుగైన వైద్యానికి ఫ్యామిలీ ఫిజీషియన్

విశాలాంధ్ర-ఉండి: ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో భాగంగా ఉండి మండలానికి నూతనంగా కేటాయించిన రెండు 104 వాహ నాలలో ఒక వాహనాన్ని సోమవారం ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, రెండవ వాహనాన్ని యండగండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిసిసిబి చైర్మన్

పివిఎల్ నరసింహారాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ కార్యక్రమాన్ని ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉండి ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, కలిసిపూడి సర్పంచ్ కేశబోయిన జానకి, ఎండగండి గ్రామ సర్పంచ్ గోగులమండ చిన్న కృష్ణమూర్తి, పలువురు నాయకులు 104 డాక్టర్ నరసరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసం జనసేన

విశాలాంధ్ర - కాకినాడ : జనం కోసం జనసేన పవన్ కోసం మనం. అనే నినాదంతో కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ రెండవ రోజు నేమం గ్రామం గుత్తుల వారి పాలెంలో ప్రచారం నిర్వహించి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇన్చార్జి పంతం నానాజీ. స్థానికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు అని, నిత్యావసర ధరలు అధికంగా

ఉన్నాయని, సామాన్యుడు బ్రతకడం కష్టంగా ఉందని స్థానికులు నానాజీకి తెలిపారు. మీరందరు ఆశీర్వదించి పవన్ కళ్యాణ్ ప్రజా ప్రభుత్వం వచ్చేలా చూడండి, మీ కష్టాలు త్వరలో తీరుతాయని తెలియచేసారు. అర్హతలు ఉన్న చాలా మందికి పెన్షన్‌లు, పట్టాలు, వేరే ప్రాంతాలవారికి, ఇక్కడ పట్టాలు ఇచ్చారు కానీ ఇక్కడ వారికీ ఎక్కడ పట్టాలు ఇవ్వకపోవడం చాలా దారుణం అని, ఎక్కడ కూడా గ్రామ సభలు నిర్వహించడం లేదని, కొన్ని రోజులు చూసి సభలు పెట్టక పోతే జనసేన ఆధ్వర్యంలో మేమే నిర్వహించి సమస్యలు తీసుకుని జిల్లా కలెక్టర్ వారిని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానికులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

పంట ధ్వంసం చేయించిన ముగ్గురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి.నరసాపురం: మొక్కజొన్న పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేయించిన ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె. సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా లోని పెదవేగి మండలం మొండూరు గ్రామానికి చెందిన బలుసు రామారావు కుమారుడు శ్రీనివాస చౌదరికి టి నరసాపురం మండలంలోని గుడ్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 73లో 9 ఎకరాల పొలం ఉంది. దానిలోని 8 ఎకరాలలో పామాయిల్ తోట ఉందని మిగిలిన ఒక ఎకరంలో మొక్కజొన్న పంట వేసారు. ఆ పంటను ఈనెల 20న రాత్రి సమయంలో జిల్లాలోని దెందులూరు గ్రామానికి చెందిన కొడాలి శ్రీ కృష్ణ వరప్రసాద్, ఆయన ఇద్దరు కుమార్తెలు సుజాత, స్రవంతి ముగ్గురూ కలిసి బలుసు శ్రీనివాస చౌదరి పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ తో ధ్వంసం చేశారు. సుమారు రూ. లక్ష విలువైన మొక్కజొన్న పంటను దున్నించి పంట నష్టం కలిగించారని అందిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన సముదాయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద 5.5 కోట్ల రూపాయలతో పార్కింగ్ ప్రాంగణం వద్ద నిర్మించనున్న వకుళా మాత అన్నదాన సముదాయానికి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ

ఏపీఐఐసీ చైర్మన్ ఘూకొల్లపు శివరామ సుబ్రహ్మణ్యం, రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం 2019 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎంతగానో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. సుమారు 4 కోట్ల రూపాయలతో ప్రాకార మండపాలు నిర్మించినట్టు వివరించారు. ఆలయం చుట్టూ గ్రానైట్ వేయించడం, పార్కింగ్ ప్రాంగణం వద్ద 55 లక్షల రూపాయలతో కళ్యాణ ప్రాంగణం నిర్మించినట్టు పేర్కొన్నారు.